Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 157 | హైదరాబాద్ | గురువారం 12 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# సర్కారు బడుల్లో పూర్వ ప్రాథమిక విద్య

## 12 జిల్లాల్లోని 210 పాఠశాలల్లో ప్రారంభిస్తూ ఉత్తర్వులు

### ఈ విద్యా సంవత్సరం నుంచి మరో 5,651 బడుల్లో కంప్యూటర్ ల్యాబ్‌లు

### నేడు పాఠశాలల పునఃప్రారంభం

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

వేసవి సెలవులు ముగిశాయి. గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు 50 రోజులపాటు ఆటపాటల్లో మునిగిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యాసంవత్సరంలో పాఠశాల విద్యాశాఖలో ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. తరగతికి తగినట్లు అభ్యసన సామర్థ్యాలు సాధించేలా.. విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా ఈసారి ముందుకు వెళ్తోంది. చిన్నారులను ప్రభుత్వ బడుల వైపు ఆకర్షించేందుకు పూర్వ ప్రాథమిక తరగతులనూ అందుబాటులోకి తెస్తోంది. కృత్రిమ మేధ సాంకేతికత ఆధారంగా పిల్లలకు చదువు నేర్పించే కార్యక్రమాన్ని అమలు చేయనుంది.

రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లోని 210 ప్రాథమిక పాఠశాలల్లో ఈసారి పూర్వ ప్రాథమిక తరగతుల(ప్రీ ప్రైమరీ)ను ప్రారంభిస్తూ విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విద్యార్థులకు సైతం ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందజేస్తారు. మధ్యాహ్న భోజనం కూడా అందిస్తారు.

గత విద్యా సంవత్సరం చివరిలో 513 ప్రాథమిక పాఠశాలల్లో బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో కృత్రిమ మేధ సాంకేతికత ఆధారంగా చిన్నారులకు విద్యా బోధన చేసేందుకు కంప్యూటర్ ల్యాబ్‌లను నెలకొల్పింది. ఈసారి మరో 5,651 ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఒక్కో బడికి ఐదు కంప్యూటర్లతో ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వివిధ అంశాలపై 1.12 లక్షల మంది టీచర్లకు శిక్షణ ఇచ్చారు. 283 కేజీబీవీల్లో ఇంటర్ విద్య

- మిగతా 2వ పేజీలో

## ప్రభుత్వ ఆమోదంతోనే

# కాళేశ్వరం పనులు

## బ్యారేజీల్లో నీటి నిల్వ నిర్ణయం ఇంజినీర్లదే



- తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేకనే మేడిగడ్డకు..
- సాంకేతిక సిఫార్సులతోనే సుందిళ్ల, అన్నారం స్థలాల మార్పు
- అవేవీ రాజకీయ నిర్ణయాలు కాదు
- విచారణ కమిషన్ ఎదుట కేసీఆర్ వాంగ్మూలం
- ఆరోగ్యం బాగాలేదని బహిరంగ విచారణ వద్దన్న మాజీ సీఎం
- ఇన్ కెమెరా విచారణ నిర్వహించిన జస్టిస్ ఘోష్

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాల్లో ప్రతి పని కూడా ప్రభుత్వం, మంత్రివర్గం ఆమోదంతోనే చేపట్టినట్లు మాజీ ముఖ్యమంత్రి, భారాస అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు తెలిపారు. బ్యారేజీల్లో నీటి నిల్వ నిర్ణయం ఇంజినీర్లదేనని స్పష్టం చేశారు. బ్యారేజీల నిర్మాణ ప్రాంతాలను సాంకేతిక బృందమే నిర్ణయించిందని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజి కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ నేపథ్యంలో.. వీటి నిర్మాణాలపై విచారణకు ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట బుధవారం కేసీఆర్ హాజరయ్యారు. హైదరాబాద్ బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు వచ్చిన కేసీఆర్.. నేరుగా జస్టిస్ పీసీ ఘోష్ ఛాంబర్‌కు వెళ్లి ఆయనను కలిశారు. కమిషన్ బహిరంగ విచారణకు పరిమిత సంఖ్యలో మీడియా ప్రతినిధులను, కమిషన్‌లోని వివిధ విభాగాల ఇంజినీర్లను అనుమతించారు. కానీ 11.45 గంటల సమయంలో కమిషన్ కార్యదర్శి వచ్చి.. కేసీఆర్ జలుబు కారణంగా వ్యక్తిగతంగా విచారణ జరపాలని కోరారని, దీనికి కమిషన్ అంగీకరించినందున అందరూ వెళ్లిపోవాలని సూచించారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు జస్టిస్ పీసీ ఘోష్ అప్పటికప్పుడు

- మిగతా 2వ పేజీలో

### నీటి నిల్వ రాజకీయ నిర్ణయం కాదు

"కాళేశ్వరం అనేది చాలా పెద్ద ప్రాజెక్టు. నాలుగు వేల మంది ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులు పనిచేశారు. అన్నారం, సుందిళ్ల స్థలాల మార్పుపై ప్రమాణాలకు అనుగుణంగానే టెక్నికల్ టీం నిర్ణయం తీసుకుంది. ఏదీ రాజకీయ నిర్ణయం కాదు. జలాశయాల్లో నీటిని నిల్వ చేయాలనేది సాంకేతికపరమైన నిర్ణయం. రిజర్వాయర్లలో ఎంత మట్టంతో నీటిని నిల్వ చేస్తే పంప్‌హౌస్‌ల ద్వారా నీటిని తరలించవచ్చనేది ఇంజినీర్ల నిర్ణయం" అని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి మూలమైన నీళ్ల కోసం కొత్త ప్రాజెక్టులు నిర్మించడానికి వీలుగా నిధుల సమీకరణకు కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేశాం. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల నుంచి కార్పొరేషన్ రుణాలు తీసుకుంది. రుణాలు ఇచ్చిన సంస్థలు ప్రభుత్వాన్ని గ్యారంటీ అడిగాయి. ప్రాజెక్టు పూర్తయ్యాక వచ్చే రాబడితో రుణాలు చెల్లించాలని నిర్ణయం జరిగింది. ఆదాయం వచ్చేవరకు రుణాల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం బాధ్యత తీసుకుంది" అని కేసీఆర్ వివరించారు.



# కేసీఆర్.. కిషన్‌రెడ్డి ఒక్కటే

## తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారు

- కాళేశ్వరం నిబంధనల ప్రకారమే జరిగిందన్న ఈటల.. దాన్నే సమర్థించిన కిషన్‌రెడ్డి
- మోదీ, అమిత్‌షా మాటలకు భిన్నమైన ఈ ధోరణి దేనికి సంకేతం?
- ఆ ప్రాజెక్టుపై రెండుమూడు రోజుల్లో అన్ని విషయాలూ చెబుతా
- కేసీఆర్ కుటుంబానికి కాంగ్రెస్‌లోకి ప్రవేశం లేదు
- దిల్లీలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కేసీఆర్, కేటీఆర్, కిషన్‌రెడ్డిల ఆలోచన ఒకటే తీరుగా ఉందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులను వారు అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం విషయంలో విచారణ కమిషన్ ఎదుట ఈటల ఇచ్చిన వాంగ్మూలం.. కేసీఆర్ వాదనలకు అనుగుణంగానే ఉందని, దాన్నే కిషన్‌రెడ్డి కూడా సమర్థించడంలో అంతర్యమేమిటని సీఎం ప్రశ్నించారు.

-2లో



# ఓఎంసీ దోషులకు బెయిలు

## గాలి జనార్దనరెడ్డి శిక్ష కూడా నిలిపివేత

### తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఓఎంసీ కేసులో దోషులైన గాలి జనార్దనరెడ్డి, బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు బుధవారం హైకోర్టు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. రూ.10 లక్షల వ్యక్తిగత బాండ్‌తోపాటు మరో రెండు పూచీకత్తులు సమర్పించాలంటూ బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, మెఫజ్ అలీఖాన్‌లను ఆదేశించింది. రూ.లక్ష వ్యక్తిగత బాండ్‌తోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులు సమర్పించాలంటూ గనుల శాఖ మాజీ డైరెక్టర్ వి.డి.రాజగోపాల్‌ను ఆదేశించింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, ఎలాంటి క్రిమినల్ చర్యలకు పాల్పడరాదని షరతు విధించింది. గాలి జనార్దనరెడ్డితోపాటు ఓబుళాపురం మైనింగ్ కంపెనీలను దోషిగా నిర్ధారిస్తూ సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పు అమలును కూడా నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అక్రమ మైనింగ్ కేసులో ఏడేళ్ల శిక్ష పడిన ఓఎంసీ దోషులు దాఖలు చేసిన బెయిలు పిటిషన్‌లపై విచారించిన జస్టిస్ కె.లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పలు సుప్రీంకోర్టు తీర్పులను ప్రస్తావిస్తూ గాలి జనార్దనరెడ్డిని దోషిగా నిర్ధారిస్తూ సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పు అమలును నిలిపివేయకపోతే ప్రజల విశ్వాసం పొంది ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ప్రజలకు సేవలందించలేరని పేర్కొన్నారు. ఇప్పటికే సగానికిపైగా

- మిగతా 2వ పేజీలో



# శాసనసభ సమావేశాల్లోపే విత్తనచట్ట ముసాయిదా

## సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశం

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

వచ్చే శాసనసభ సమావేశాల్లోపు విత్తనచట్టం ముసాయిదాను సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని, విత్తన కంపెనీలను కూడా చట్టం పరిధిలోకి తెచ్చి విత్తనోత్పత్తి రైతులు

- మిగతా 2వ పేజీలో



# జులై చివరి నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

## రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై రక్షణశాఖ అధికారి: మంత్రి ఉత్తమ్

ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

జులై చివరి నుంచి అత్యాధునిక పద్ధతుల ద్వారా శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకం పనులను పునఃప్రారంభించబోతున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఈసారి ఈ తవ్వకం పనుల కోసం కేంద్ర రక్షణశాఖకు చెందిన నిపుణుల సహకారం తీసుకోనున్నట్లు వెల్లడించారు. పనులు మొదలు పెట్టడానికంటే ముందు డెన్మార్క్ నుంచి తెప్పిస్తున్న అత్యాధునిక పరికరాల ద్వారా 44 కిలోమీటర్ల సొరంగమార్గంపై హెలికాప్టర్

- మిగతా 2వ పేజీలో

# ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌కెమెరా విచారణకు నిర్ణయించినట్లు తెలిసింది. 12.05 గంటలకు జస్టిస్ ఘోష్ విచారణ ప్రారంభించారు. సుమారు 50 నిమిషాలు విచారణ జరగ్గా, కమిషన్ 18 ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టు మార్పునకు కారణాలు, మూడు బ్యారేజీల నిర్మాణాలకు అనుమతులు, అన్నారం, సుందిళ్ల నిర్మాణ స్థలాల్లో మార్పులు, బ్యారేజీల్లో నీటి నిల్వ చేయమన్నది ఎవరు, కార్పొరేషన్ ఏర్పాటు, రుణాల తిరిగి చెల్లింపులు తదితర ప్రశ్నలను కమిషన్ వేసినట్లు తెలిసింది. ప్రాజెక్టు రీ ఇంజినీరింగ్, తుమ్మిడిహెట్టి నుంచి మార్చాల్సి రావడం, బ్యారేజీల ఎంపిక, వాప్కోస్ అధ్యయనం, కేంద్ర జలసంఘం అనుమతులు తదితర అంశాలతో 'ది లైఫ్ లైన్ ఆఫ్ తెలంగాణ' పేరుతో ఓ నివేదికను కేసీఆర్ కమిషన్‌కు అందజేసినట్లు తెలిసింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. జస్టిస్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ ఇచ్చిన సమాధానాలు ఇలా ఉన్నాయి.

### వాప్కోస్ సర్వే.. సీడబ్ల్యూసీ నివేదికలతోనే మేడిగడ్డకు మార్పు

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి అన్ని అనుమతులు వచ్చాయని కేసీఆర్ పేర్కొన్నారు. "ప్రాజెక్టు కోసం కేంద్ర జల సంఘానికి సంబంధించి 11 డైరెక్టరేట్ల నుంచి అనుమతులు తీసుకున్నాం. ప్రాణహిత- చేవెళ్ల సుజల స్రవంతి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించ తలపెట్టిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ వద్ద ఎగువ రాష్ట్రాల వినియోగం పోను 63 టీఎంసీల లభ్యత మాత్రమే ఉన్నట్లు సీడబ్ల్యూసీ చెప్పింది. అక్కడ 165 టీఎంసీల లభ్యత ఉన్నప్పటికీ భవిష్యత్‌లో ఎగువ రాష్ట్రాల వినియోగాన్ని మినహాయిస్తే.. తెలంగాణ సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నీళ్లు చాలని స్థితి. పైగా మహారాష్ట్రలో ఏర్పడుతున్న ముంపు, చాప్రాల్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం మునక తదితర సమస్యలతో ఆ రాష్ట్రం 152 మీటర్ల వద్ద బ్యారేజీ నిర్మాణానికి ఒప్పుకోలేదు. 148 మీటర్ల వద్ద నిర్మించుకోవాలని సూచించింది. ఈ మట్టంలో అందుబాటులో ఉండేది 48 టీఎంసీలే. 16 లక్షల ఎకరాల సాగు అవసరాలు, తాగు అవసరాలకు ఈ నీళ్లు చాలవు. పైగా తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు కాలువ నిర్మాణానికి బొగ్గు బ్లాకులు అడ్డంగా ఉన్నట్లు తేలింది. దీంతో ప్రాజెక్టుల రీడిజైన్‌లో భాగంగా తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చాల్సి వచ్చింది. గోదావరిపై నీటి లభ్యత ఉండే ప్రాంతాలను అధ్యయనం చేసేందుకు అంతర్జాతీయంగా పేరొందిన వాప్కోస్ ద్వారా సర్వేకు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్రం ప్రధానమంత్రికి లేఖ రాసింది. హెలికాప్టర్ ద్వారా లైడార్ సర్వే చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలని రక్షణశాఖ మంత్రిని కూడా కోరడంతో అంగీకరించారు. కేంద్ర జలసంఘం, వాప్కోస్ సంస్థలు కలిసి సర్వే చేసి నివేదిక ఇచ్చాయి. మేడిగడ్డ వద్ద 282.30 టీఎంసీల నీటి లభ్యత ఉందంటూ 230 టీఎంసీలను ఎత్తిపోసుకునేందుకు సీడబ్ల్యూసీ అనుమతులు ఇచ్చింది. వాప్కోస్ సంస్థ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు కూడా సూచనలు చేసింది. అనంతరమే మంత్రిమండలి అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం బ్యారేజీలను చేపట్టింది" అని కేసీఆర్ స్పష్టం చేశారు.

### నిర్వహణకు రూ. 280 కోట్లు ఇచ్చాం

బ్యారేజీల నిర్వహణ బాధ్యతల నుంచి (డిఫెక్ట్ లయబిలిటీ వ్యవధి ముగిశాక) నిర్మాణ సంస్థలు వైదొలగాక.. వాటిని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ కోసం.. 2020, డిసెంబరు 28న ప్రత్యేకంగా జీవో 45 విడుదల చేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. నిర్వహణకు ప్రభుత్వంపై ఆధారపడకుండా ఇంజినీర్లే నిధులు కేటాయించుకునేలా రూ. 280 కోట్లు అందుబాటులో ఉంచుతూ.. ఇంజినీర్ ఇన్ చీఫ్‌కు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పించినట్లు వివరించారు. బ్యారేజీల నిర్వహణకు ఈఈ స్థాయి అధికారిని నియమించినట్లు తెలిపారు. 2017 డిసెంబరు తొమ్మిదిన ముఖ్యమంత్రి వద్ద జరిగిన సమావేశం మినిట్స్ గురించి



అడగ్గా.. "ఏం సమావేశం" అని ప్రశ్నించిన కేసీఆర్.. ఏమీ జవాబు చెప్పలేదని తెలిసింది. కమిషన్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడకుండానే కేసీఆర్ ఇంటికి పయనమయ్యారు.

# శాసనసభ సమావేశాల్లోపే విత్తనచట్టం ముసాయిదా

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోయిన సందర్భాలలో ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేటాయింపుల మేరకు ఎరువులు సరఫరా చేయకపోవడంపై ఎరువుల కంపెనీల ప్రతినిధులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలం సీజన్‌లో ఎరువులు, విత్తనాల పంపిణీపై బుధవారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి జిల్లాలోను ఈ నెలకు సరిపడా ఎరువులనే కాకుండా, వచ్చే నెలకు అవసరమయ్యే వాటిని కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ చేయాలి" అని సూచించారు. ధరల లోటు చెల్లింపు పథకంపై అధ్యయనం: పత్తి కొనుగోళ్లలో మద్దతు ధర స్థానంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ధరల లోటు చెల్లింపు పథకం(ప్రైస్ డెఫిషియెన్సీ పేమెంట్ స్కీం)పై అధ్యయనం చేయాలని, దాని వల్ల కలిగే లాభనష్టాలను నివేదించాలని మార్కెటింగ్ శాఖ సంచాలకుడిని మంత్రి తుమ్మల ఆదేశించారు. దీనిపై బుధవారం ఆయన అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాను ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన నేపథ్యంలో 19న నీతి ఆయోగ్ సమావేశం నిర్వహిస్తున్నందుకు అంతకంటే ముందే నివేదిక రూపొందించాలన్నారు. సీఎం ఆదేశాల మేరకు కొహెడ మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టి వచ్చే మామిడి సీజన్ వరకు రైతులకు అందుబాటులోకి తేవాలని సూచించారు.

# కేసీఆర్.. కిషన్‌రెడ్డి ఒక్కటే

- అధిష్ఠానంతో చర్చ మంత్రివర్గ శాఖలపై కాదు.. కర్ణాటకలో కులగణనపైనే..

**ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ**

తాను ఉన్నంతవరకు.. కేసీఆర్ కుటుంబంలో ఎవరినీ కాంగ్రెస్‌లోకి రానివ్వబోనని స్పష్టం చేశారు. దిల్లీకొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో మాట్లాడిన అనంతరం హైదరాబాద్‌కు పయనమయ్యే ముందు బుధవారం మధ్యాహ్నం తన అధికార నివాసంలో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. దిల్లీలో పార్టీ పెద్దలతో గత రెండు రోజులుగా జరిగిన చర్చలు తెలంగాణలో మంత్రుల శాఖల కేటాయింపుపై కాదని, కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. తెలంగాణ కులగణన నమూనాను కర్ణాటకలోనూ అమలు చేయాలని నిర్ణయించిన అధిష్ఠానం.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపము ఖ్యమంత్రి డీకే శివకుమార్‌లతో పాటు తనను పిలిపించి చర్చించిందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేరిన వారికి తన వద్ద ఉన్న శాఖలను కేటాయిస్తున్నట్లు చెప్పారు.



పాత మంత్రులెవరైనా పనిభారం పెరిగిన కారణంగా తమ శాఖలను మార్చమని కోరితే తప్ప వాటి జోలికి పోమన్నారు. ఇంతవరకూ ఏ మంత్రీ ఆ విషయంపై తనను కలవలేదని స్పష్టం చేశారు.

### కులసర్వే ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ

"ఇదివరకు కర్ణాటక ప్రభుత్వం చేసిన కులగణన తెలంగాణ మాదిరి పక్కా ఫార్మాట్‌లో లేదు. కర్ణాటక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రికి దాని గురించి వివరించడానికి పార్టీ పెద్దలు నన్ను పిలిచారు. మంగళవారం ఇక్కడి పార్టీ ప్రధాన కార్యాలయంలో మల్లికార్జునఖర్గే, రాహుల్‌గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లతో సుమారు గంటన్నరపాటు దీనిపై మాట్లాడాం. తెలంగాణలో చేపట్టింది కేవలం కుల సర్వే కాదు. కుటుంబాల స్థితిగతులను 360 డిగ్రీల్లో తెలుసుకోవడానికి ప్రయత్నించాం. ఇంటింటికీ తిరిగి 60 రోజుల్లో 96.5% కుటుంబాల వివరాలను ఎన్యుమరేటర్లు సేకరించారు. 3.5% మంది ఆ సర్వేలో పాల్గొనకపోవడంతో వారికి మరోసారి అవకాశం ఇవ్వడానికి టోల్‌ఫ్రీ నంబర్లు, ఆన్‌లైన్ వ్యవస్థ, వార్డులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు పెట్టి వివరాలు సేకరించే ప్రయత్నం చేశాం. ఈ సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగానే మంత్రివర్గ విస్తరణ చేపట్టి ఎస్సీ, బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాం. కులగణన ఆధారంగా ప్రభుత్వపరమైన చర్యల గురించి మదింపు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ ఏర్పాటు చేశాం. ఆ కమిటీ సిఫార్సుల ప్రకారం ముందడుగు వేస్తాం.

### శాఖల గురించి పార్టీ పెద్దలతో చర్చిస్తే తప్పేముంది?

తాను పార్టీ పెద్దలతో మంత్రి పదవుల గురించి మాట్లాడేందుకు వచ్చి ఉంటే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి, పీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి కూడా ఉండేవారు. దానిపై చర్చలేదు కాబట్టే వారెవరూ రాలేదు. మంత్రి పదవుల కేటాయింపు అంశం ముఖ్యమంత్రి అధికార పరిధిలోనిదన్నది వాస్తవమే. ఇక్కడ నడుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాదు. అందువల్ల శాఖల కేటాయింపు గురించి పార్టీ పెద్దలతో చర్చించడంలో తప్పు లేదు. భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు దిల్లీ పెద్దలతో మాట్లాడకుండానే మంత్రివర్గ విస్తరణలు చేపడుతున్నారా? దిల్లీలో ఉన్న మీడియా ప్రతినిధులు మీ ప్రధాన కార్యాలయం ఉన్న హైదరాబాద్‌కు వార్తలు పంపుతున్నట్లుగానే నేను మా పార్టీ ప్రధాన కార్యాలయం ఉన్న దిల్లీకొచ్చి మాట్లాడుతున్నా. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడేందుకు నేను 500 సార్లయినా ఇక్కడికొస్తా. నా గురించి అవాకులు చవాకులు మాట్లాడుతున్న భారాస నాయకులు ఉదయం లేచిన దగ్గరి నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు ఎందుకు వెళ్తున్నారు? మంత్రుల శాఖల కేటాయింపులో కాస్త ఆలస్యమైతేనే కొందరు పనిలేని నాయకులు ఏవేవో మాట్లాడుతున్నారు. కేసీఆర్ హయాంలో ఆరునెలలపాటు మంత్రివర్గమే ఏర్పాటు కాలేదన్న విషయం వాళ్లకు గుర్తులేదా?

రాష్ట్రంలో కేసీఆర్-కేటీఆర్-కిషన్‌రెడ్డిల ఆలోచన ఒక్కటి కాబట్టే ఎవరూ కులగణన సర్వేలో పాల్గొనలేదు. కేసీఆర్, కేటీఆర్ ఏం చెబితే కిషన్‌రెడ్డి అది చేస్తున్నారు. భాజపా ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం కమిషన్ ముందుకెళ్లి అంతా నిబంధనల ప్రకారమే జరిగిందని చెబితే కిషన్‌రెడ్డి దాన్నే సమర్థించారు. కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ఏటీఎంలా మారిందని ఇదివరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా చెప్పిన మాటలను కూడా కాదని రాష్ట్ర భాజపా నాయకులు కాళేశ్వరాన్ని సమర్థించడం దేనికి సంకేతం? కేసీఆర్ మెట్రో విస్తరణను వ్యతిరేకిస్తే కిషన్‌రెడ్డి కూడా వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్‌జోషీలు తమ స్వరాష్ట్ర రాజధానులైన చెన్నై, బెంగళూరులకు మెట్రో ప్రాజెక్టులు తీసుకెళ్తే కిషన్‌రెడ్డి మాత్రం హైదరాబాద్‌కు మెట్రో రాకుండా అడ్డుపడుతున్నారు. రాష్ట్రం నుంచి 8 మంది భాజపా ఎంపీలున్నా ఏనాడూ ప్రధానమంత్రిని కలిసి అభివృద్ధి గురించి అడిగిన పాపాన పోలేదు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రాజెక్టుల వివరాలు ప్రధాని నాకు అందించిన వెంటనే అన్నింటినీ పరిష్కరించాను. బీబీనగర్ ఎయిమ్స్ సమస్యను కేంద్రమంత్రి నడ్డా నా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే ఆగమేఘాల మీద పరిష్కరించాను. ఏ ముఖ్యమంత్రీ ఇంత వేగంగా స్పందించలేదని ఆయన నన్ను ప్రశంసించారు కూడా. కానీ కిషన్‌రెడ్డి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర ప్రాజెక్టులపై ఆయన దిల్లీలోనో, హైదరాబాద్‌లోనో ఎందుకు సమీక్ష నిర్వహించరు? కావాలంటే నేను యంత్రాంగాన్ని తీసుకుని దిల్లీకి వస్తా. లేదా.. హైదరాబాద్ సెక్రటేరియట్‌లోనే ఏర్పాట్లు చేస్తా. ఆటోమేటిక్‌గా వచ్చే నిధులను తన ఘనతగా చెప్పుకోవడం తప్ప, కిషన్‌రెడ్డి స్వయంగా ప్రయత్నించి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదు. రాష్ట్రానికి అతిపెద్ద సమస్య కిషన్‌రెడ్డే" అంటూ సీఎం విమర్శించారు.

### తెలంగాణ దుష్మన్‌లను కాంగ్రెస్‌లోకి రానివ్వం

కేసీఆర్ కుటుంబమంతా కొరివి దయ్యాలే. తెలంగాణకు తీరని ద్రోహం చేసిన ఆ కుటుంబంలో ఎవరికీ నేనుండగా కాంగ్రెస్‌లోకి ప్రవేశం ఉండదు. ఈ మాట రాసిపెట్టుకోండి. కవిత లేఖ ఒట్టి డ్రామా. వారి గురించి ప్రజలెవరూ మాట్లాడుకోవడంలేదన్న భయంతోనే లేఖ పేరుతో డ్రామా ఆడారు. కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న కవిత.. తన తండ్రి కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తుంటే, ఆ దయ్యాలతో పాటే ఆమె కూడా ఉన్నారు. చట్టబద్ధంగా ఏర్పాటు చేసిన కమిషన్లు పిలిస్తే దాన్ని కక్ష సాధింపు అని చెప్పడంలో అర్థం లేదు. కాళేశ్వరంలో జరిగిన విషయాల గురించి నేను రెండురోజుల్లో విలేకర్ల సమావేశం పెట్టి అన్ని వివరాలూ చెబుతా. ఇదేమీ కమిషన్‌ను ప్రభావితం చేయడం కిందికి రాదు. కమిషన్ స్వతంత్రంగా పనిచేస్తుంది. దానికి, ప్రభుత్వానికి సంబంధం లేదు. మా దగ్గర ఉన్న రికార్డుల ఆధారంగా మా వాదనను ప్రజలకు వినిపిస్తాం.

కేసీఆర్ తన మంత్రివర్గంలో 13 మంది అగ్రవర్ణాల వారికి స్థానం కల్పించి.. 40% జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కలిపి కేవలం 3 పదవులిచ్చారు. కానీ మేం ఎస్సీలకు నాలుగు మంత్రి పదవులు, ఒక స్పీకర్ పదవి కేటాయించాం. ఎస్టీలకు ఒక మంత్రి పదవి, ఒక డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చాం. రాష్ట్రంలో 29 మంత్రిత్వశాఖల్లో ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శుల పదవుల్లోనూ 80% మంది బలహీనవర్గాలకు చెందినవారే ఉన్నారు. మంత్రివర్గంతోపాటు, బ్యూరోక్రసీలోనూ సామాజిక న్యాయం అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.



# సర్కారు బడుల్లో పూర్వ ప్రాథమిక విద్య

(మొదటి పేజీ తరువాయి)

వరకు అందిస్తుండగా ఈసారి నుంచి మరో 120 కేజీబీవీల్లో ఇంటర్ అందుబాటులోకి రానుంది. దానివల్ల 7,680 సీట్లు కొత్తగా రానున్నాయి.

అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మేథమేటిక్స్(స్టెమ్) విద్యను అందుకునేందుకు వీలుగా టీ-స్టెమ్ ల్యాబ్‌లను నెలకొల్పుతున్నారు. 6-10 తరగతుల విద్యార్థులు వాటి ద్వారా ఆన్‌లైన్‌లో ఆ సబ్జెక్టులను మరింత లోతుగా నేర్చుకోవచ్చు.

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యాసంవత్సరానికి ఐదో తరగతిలో 51,408 సీట్లకు నిర్వహించిన ప్రవేశాలు మే నెలాఖరు నాటికే పూర్తయ్యాయి. 6, 7, 8, 9వ తరగతుల్లోని బ్యాక్‌లాగ్ ఖాళీలూ భర్తీ అయ్యాయి.

### డప్పు కొట్టి.. రారమ్మని ఆహ్వానించి

హైదరాబాద్ కంటోన్మెంట్ తిరుమలగిరి మడ్‌ఫోర్ట్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బుధవారం ప్రదర్శన చేపట్టారు. సిబ్బంది డప్పు కొడుతూ గురువారం నుంచి పిల్లల్ని బడికి పంపాలని తల్లిదండ్రులను కోరారు.



# జులై చివరి నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఎలక్ట్రోమాగ్నెటిక్, లైడార్ సర్వే నిర్వహించి భూమిలోపలి పొరల్లో ఉన్న పరిస్థితులన్నింటిపై అధ్యయనం చేయించబోతున్నట్లు తెలిపారు. ఈ సొరంగమార్గం భవిష్యత్తు కార్యాచరణపై కేంద్ర రక్షణశాఖ అధికారులతో చర్చించిన తర్వాత బుధవారం దిల్లీలో తెలంగాణభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. "సొరంగంలో ప్రమాదం జరిగిన తర్వాత పనులను ఎలా కొనసాగించాలన్న అంశంపై అధ్యయనం చేయడానికి 8 మంది నిపుణులతో కమిటీ వేశాం. వారి సూచనలతో ఇబ్బందుల్లేకుండా పనులు కొనసాగించడానికి కేంద్ర రక్షణశాఖ సాయం కోరాం. ఇదివరకు రోహ్‌తంగ్, జోజిలా సొరంగమార్గాల నిర్మాణం చేపట్టిన కర్నల్ పరీక్షిత్ మెహ్రాను రెండేళ్లపాటు రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై పంపడానికి రక్షణశాఖ అంగీకరించింది. ఆయన రాష్ట్ర ప్రభుత్వంలో జలవనరులశాఖ ప్రత్యేక కార్యదర్శి హోదాలో సొరంగమార్గాల నిర్మాణాలను పర్యవేక్షిస్తారు. ఎస్ఎల్‌బీసీతోపాటు, ఇతర ప్రాజెక్టుల్లో ఉన్న సొరంగ తవ్వకాలనూ చూస్తారు. అలాగే సరిహద్దు రహదారుల సంస్థ మాజీ డైరెక్టర్ జనరల్, ఇంటర్నేషనల్ రోడ్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా ఉన్న జనరల్ హర్పాల్‌సింగ్ గౌరవ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వానికి ఉచితంగా సేవలు అందించబోతున్నారు.

### రెండేళ్లలో పూర్తిచేస్తాం

మరోవైపు సొరంగ తవ్వకం పూర్తయిన 35 కిలోమీటర్లతోపాటు, మిగిలిన 9 కిలోమీటర్లపై జులై 12 నుంచి వారం పాటు సర్వే నిర్వహిస్తాం. ఇందుకోసం తక్కువ ఎత్తులో ఎగిరే హెలికాప్టర్లు కావాల్సి ఉన్నందున ఇండియన్ ఎయిర్‌ఫోర్సు, పవన్‌హన్స్ సాయం కోరాం. ఈ సర్వేకు రూ.2కోట్లకు మించి ఖర్చుకాదు. ఈ మొత్తం కార్యకలాపాలను భూగర్భశాస్త్రంలో అపార అనుభవం ఉన్న నార్త్ ఈస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ తివారీ సమన్వయం చేస్తారు. సురక్షితంగా తవ్వకాలు జరపడానికి అత్యాధునిక యంత్ర పరికరాలను ఉపయోగించబోతున్నాం. ఇది టన్నెల్ బోరింగ్ మిషన్‌కు ప్రత్యామ్నాయంగా పనిచేస్తుంది. రెండువైపుల నుంచి పనులు చేస్తూ 2 ఏళ్లలో మొత్తం టన్నెల్ తవ్వకం పూర్తిచేసి నల్గొండ జిల్లాలోని 3.4 లక్షల ఎకరాలకు నీరివ్వాలనేది లక్ష్యం. పనులన్నీ ఇదివరకు నిర్ణయించిన రూ.4,500 కోట్ల అంచనాల పరిధిలోనే ఉంటాయి" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఓఎంసీ దోషులకు బెయిలు

(మొదటి పేజీ తరువాయి)

శిక్ష అనుభవించిన నేపథ్యంలో అన్ని అంశాలను, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని గాలిని దోషిగా నిర్ధారిస్తూ సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేయడంతోపాటు బెయిలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజగోపాల్, బి.వి.శ్రీనివాసరెడ్డిల వయసు, ఆరోగ్యాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని బెయిలు మంజూరు చేస్తున్నామన్నారు. అంతేగాకుండా దోషులు కేసు విచారణ సందర్భంగా బెయిలు పొందినప్పుడు షరతుల ఉల్లంఘనకు పాల్పడలేదని, విచారణకు సహకరించలేదన్న ఆరోపణలు లేవని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని దోషులకు బెయిలు మంజూరు చేస్తున్నామన్నారు.



# జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల, స్టాపర్ జూన్ 11

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు. 2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టేందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు



సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండు తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. సమావేశం పిదప జిల్లా కలెక్టర్, కేంద్ర అధికారుల బృందంతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు తో పేదింటి కళ సహకారం అయింది

### మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు

ఖానాపురం జూన్11 (ప్రజా తీర్పు)

మండలంలోని బుధరావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసిన అనంతరం ప్రొసీడింగ్స్ కాపీ లు అందజేసిన ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమురి హరిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు..ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు బుధరావు పేట గ్రామంలోఇళ్ళ నిర్మాణానికి ప్రొసీడింగ్స్ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్,ఖానాపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసుధన్ రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్,నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ బుధరావు పేట మాజీ ఎంపీటీసీ బిక్కి లింగమ్మ మురళి,బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే లాల్ సాహెబ్, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్స రమేష్,సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పోల్ టాక్స్ తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి

నర్సంపేట జూన్ 11 (ప్రజా తీర్పు)

నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట డివిజన్ కేబుల్ ఆపరేటర్స్ సమస్యలు( పోల్ టాక్స్ ) తగ్గించాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి వినతి పత్రం అందించిన నర్సంపేట డివిజన్ కేబుల్ ఆపరేటర్స్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి తప్పకుండా కేబుల్ ఆపరేటర్స్ కు న్యాయం జరిగేలా చూస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ కేబుల్ ఆపరేటర్స్ పాల్గొనడం జరిగింది.



## గంభీరావుపేటలో ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ గంభీరావుపేట జూన్ 11

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వివిధ కాలనీలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు హౌసింగ్ డిపార్ట్మెంట్ ఏఈ, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ లతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ.... దేశ చరిత్రలో ఎక్కడలేని విధంగా, నాడు స్వర్గీయ ఇందిరా గాంధీ లు తలపెట్టిన "కూడుగూడు గుడ్డ" అనే నినాదాలలో అతి ముఖ్యమైనటువంటి గూడు కల్పించాలనె లక్ష్యంతో నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో వచ్చిన పేద ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపడానికి పనిచేస్తుందన్నారు.పేద ప్రజల కన్నీరు తుడుస్తున్నటువంటి రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు ముఖ్యంగా గంభీరావుపేట గ్రామ ప్రజలందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పంపిణీ కార్యక్రమంలో ఎవరైనా అర్హులు ఉండి వారికి ఇల్లు రానట్టి తరుణంలోపట మళ్లీ దరఖాస్తు చేసుకుంటే రెండో విడత ఇంద్రమ్మ ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో కచ్చితంగా ఇల్లు మంజూరు చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులుగా మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా పేద ప్రజలకు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేషాల వెంకటి,లక్కం నాంపల్లి, జంగం రాజు,బంగ్లా రాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడవైన ప్రభాకర్,బాబు,ఎగదండి మహేష్, హౌసింగ్ ఏఈ గంభీరావుపేట పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ



(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 11)

జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పోస్టర్ ను కార్మిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా కలెక్టరేట్ లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కే. ప్రసాద్, సహాయ కార్మిక కమిషనర్ ఎస్. వెంకటరమణ, ఏ.ఎల్.ఓ. చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణను దేశంలో నెంబర్ వన్ గా నిలిపిన నేత కేసీఆర్

- రైతు నీటిగోస తీర్చిన మహానేతపై విచారణలా..?
- కెసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్ కు కాలం చెల్లింది..
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట జూన్ 11 (ప్రజా తీర్పు)

తెలంగాణ కరువును తీర్చిన జీవధార కాళేశ్వరం ప్రాజెక్ట్.

తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసీఆర్ని విచారణకు పిలవటం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజు..కాళేశ్వరం తో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్ పై విచారణ చేపట్టడం అంటే రేవంత్ రెడ్డి కక్ష సాధింపు వైఖరి స్పష్టంగా కనబడుతుంది.. కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందుతుంది. తెలంగాణను పచ్చని మాగాణంగా గా మార్చిన అపరభగీరథుడు కేసీఆర్.. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను నిలిపింది కేసీఆర్.. కెసిఆర్ పేరును మసకబార్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు.. కానీ అది కుదరదని ఆయన తెలుసుకుంటే మంచిది.. రాజకీయ కక్ష సాధింపులు వేధింపులు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడు.. తెలంగాణ ఉద్యమాన్ని, తర్వాత ప్రభుత్వాన్ని గొప్పగా నడిపిన వ్యక్తి కేసీఆర్.. స్వరాష్ట్ర సాధన, సాధించిన తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన నేత కేసిఆర్.. 60 ఏళ్లలో తెలంగాణను అరిగోసలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బతుకు మార్చిన కేసీఆర్ పై విచారణ కు పిలవడం అంటే ఇది నిజంగా హేయమైన చర్య ముమ్మాటికి కాళేశ్వరం తెలంగాణ జీవధారనే.. యావత్ తెలంగాణ సమాజం, రైతన్నలు నేడు కేసీఆర్ కి మద్దతుగా నిలుస్తున్నారు.. తెలంగాణ దిశా దశను మార్చిన కేసీఆర్ని, వారి స్థాయిని తగ్గించే కుట్ర జరుగుతుంది.. మీరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయి మరింత పెరుగుతుంది తప్ప తగ్గదుగాక తగ్గదు.కమిషన్ ముందు వాస్తవాలను కేసీఆర్ హరీష్ రావు స్పష్టంగా తెలియజేశారు.. రేవంత్ సర్కార్కు కాలం చెల్లింది. ఆరు గ్యారంటీ లు అమలు చేయకుండా కక్షసాదింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు ప్రజాక్షేత్రంలో రేవంత్ కు ప్రజలు బుద్ధి చెబుతారు..

## శిశుగృహ నుండి శిశువు దత్తత



(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 11)

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 11 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, రాజేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## కేసీఆర్ కు సంఘీ భావం తెలపడం కోసం బి.ఆర్. కే భవన్ కు పార్టీ శ్రేణులతో బయలుదేరిన సాయిబాబా

శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బి ఆర్ కే భవన్ కు కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి సంఘీభావంగా కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులతో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శేరిలింగంపల్లి నుండి తన అనుచరగణంతో బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బయలు దేరి వారికి సంఘీ భావం తెలిపారు.

## పోషణ తో కూడిన విద్యను అందించడమే లక్ష్యం

### అమ్మ మాట – అంగన్ వాడి బాట

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 11




రాజన్నసిరిసిల్ల జిల్లా మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలోఅమ్మ మాట %-% అంగన్ వాడి బాట కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని,అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల యొక్క నమోదులు పెంచడం, పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రైవేటుబడులకు ధీటుగాపూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు,ఆట వస్తువులు,ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు – త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు.ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందని, అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఈ సందర్భంగా అందరిని కోరారు. చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను కొట్టారు.ఈ కార్యక్రమంలో సిడిపివో సౌందర్య ,సూపర్ వైజర్లు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళ సంగం వారికి ఆర్థిక అక్షరాస్యత అవగాహన

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ముస్తాబాద్ జూన్ 11

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో రెజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మహిళ సంగం వారికి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పొదుపు,బడ్జెట్,నామినేషన్ ప్రాముఖ్యత, ఉద్గామ్ పోర్టల్, ఆర్బిఐ ఓంబుడ్సమేన్ పథకం,సైబర్ నేరాల గురించి ఆర్బిఐ,ఎల్డిఓ సాయితేజ రెడ్డి,జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున వివరించారు. ఇందులో సెర్ప్ ఏపీఎం దేవరాజు,ఆర్థిక అక్షరాస్యత కౌన్సెలర్స్ హరీష్,కల్పన, శ్రీకాంత్,మహిళ సంగం లీడర్ శహనాజ్ ,సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు ప్రతి మహిళకూ చేరేలా చూడాలి

- పదాధికారుల శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 11)



స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ రకాల పథకాలు ప్రతి మహిళకూ చేరేలా గ్రామ సంఘం పదాధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామైక్య సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు తిమ్మాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పదాధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో నిర్ణీత సభ్యుల కంటే తక్కువ సంఖ్య లేకుండా చూడాలని సూచించారు. దివ్యాంగులకు, 60 నుండి 65 సంవత్సరాల లోపు వృద్ధ మహిళలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులను, దివ్యాంగులను కూడా సభ్యులుగా చేర్చుకునే బాధ్యత వి.ఓ లపై ఉందన్నారు. మహిళా సంఘం అంటే ఒక నమ్మకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావివ్వకూడదని సూచించారు. పదవ తరగతి పూర్తి చేయని సభ్యులు ఎవరైనా ఉంటే ఓపెన్ స్కూల్లో చేరి పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి సభ్యురాలు బుక్ కీపింగ్, అకౌంటింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సంఘాల్లోని ఖాతా పుస్తకాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని అన్నారు. జిల్లాలో కేవలం 40 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా వాటి సంఖ్యను 150 దాకా పెంచినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. సభ్యులు తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఏపీఎం రామ్మోహన్ పాల్గొన్నారు.



## పోయిన సెల్ ఫోన్లను అప్పగించిన బెల్లంపల్లి పోలీసులు

మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 11

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ తమ సెల్ ఫోన్లను పోగొట్టుకొని వాటి యొక్క వివరాలను సిఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ఫిర్యాదు చేసారు. వారి యొక్క ఫిర్యాదు అందుకున్న వన్ టౌన్ సిఐ దేవయ్య, సిఈఐఆర్ ఆపరేటర్ ఇవి రామకృష్ణ,సిబ్బందిని అప్రమత్తం చేసి సెల్ ఫోన్లను గుర్తించి ఈరోజు బాధితులకు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ గారి ద్వారా అప్పగించారు. ఈ సందర్భంగా ఏసిపి గారు మాట్లాడుతు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఆ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లో నమోదు అవుతాయని తెలిపారు. సెల్ ఫోన్ వినియోగదారులు తాము సెల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు,ఐఎంఈఐ నెంబర్ లు భద్రపరచాలని తెలిపారు. నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సెల్ ఫోన్ ల పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ సూచించారు. తమ సెల్ ఫోన్ పోయిందని తెలియజేసిన వెంటనే స్పందించి తమ ఫోన్ ట్రాకింగ్ చేసి అప్పగించిన బెల్లంపల్లి ఏసిపి గారికి,1 టౌన్ సిఐ గారికి,సిబ్బంది కి బాదితులు కృతజ్ఞతలు తెలిపారు.



## రేకుర్తి కంటి ఆసుపత్రికి ఐఎస్ఓ సర్టిఫికెట్ల ప్రధానం

(ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 11)

స్థానిక రేకుర్తి కంటి ఆసుపత్రికి హెచ్ వైఎమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఐఎస్ఓ సర్టిఫికెట్ ను ఆసుపత్రి చైర్మన్ కొండ వేణు మూర్తికి ప్రధానం చేశారు. అధిక సంఖ్యలో కంటి ఆపరేషన్లు చేస్తున్నందుకు గాను ఐఎస్ఓ 9001:2015, ఎనర్జీ మేనేజ్మెంట్ సిస్టమ్ అనుసరిస్తున్నందుకు ఐఎస్ఓ 50001:2018, పర్యావరణ పరిరక్షణకు గాను ఐఎస్ఓ 14001:2015 లను సంస్థ అధినేత శివయ్య ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణ పరిశుభ్రతను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ కోల అన్నారెడ్డి, ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు విఫలమైతే కోర్టుల జోక్యం

### అయితే అది న్యాయ ఉగ్రవాదంగా మారకూడదు : సీజేఐ

న్యాయపరమైన క్రియాశీలత భారత్‌లో కొనసాగడమేగాక ప్రధాన పాత్ర పోషిస్తుందని, అయితే అది న్యాయపరమైన ఉగ్రవాదంగా రూపాంతరం చెందరాదని సీజేఐ గవాయ్ అభిప్రాయపడ్డారు. పౌరుల హక్కులను పరిరక్షించడంలో శాసన వ్యవస్థ, కార్య నిర్వాహక వ్యవస్థ విఫలమైనట్లు తేలిన పక్షంలో న్యాయవ్యవస్థ జోక్యం తప్పదని సీజేఐ అన్నారు. మంగళవారం ఆక్స్‌ఫర్డ్ యూనియన్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీజేఐ గవాయ్ ప్రసంగిస్తూ న్యాయపరమైన క్రియాశీలత భారత్‌లో ఉండి తీరుతుందని, అయితే అది న్యాయపరమైన ఉగ్రవాదంగా మారకూడదని అన్నారు. కొన్ని సందర్భాలలో న్యాయవ్యవస్థ తన పరిధులు దాటి ప్రవేశించకూడని ప్రాంతంలోకి ప్రవేశించవలసి వస్తుందని, అరుదైన కేసులలో మాత్రమే న్యాయపరమైన సమీక్ష అధికారాన్ని ఉపయోగించాలని నొక్కి చెప్పారు.

## పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి... అంగన్వాడీలో చేర్పించండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 11)



పిల్లల పరిపూర్ణ మానసిక వికాసానికి, శారీరక ఎదుగుదలకు అంగన్వాడీలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం నుండి అంగన్వాడీ కేంద్రాలు పున: ప్రారంభమైన నేపథ్యంలో నగరంలోని కారా?నా గడ్డ అంగన్వాడి కేంద్రంలో ప్రారంభ వేడుకలుపండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగా అంగన్వాడిలో చేరిన పిల్లల తల్లిదండ్రులను కేంద్రాలకు ఆహ్వానించారు. చిన్నారుల సందడిలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 3 నుండి ఆరేండ్ల లోపు పిల్లందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ కు ధీటుగా అంగన్వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో కూడిన విద్య అందిస్తారని తెలిపారు. నూతన సిలబస్ తో సమగ్ర శిక్షణ పొందిన టీచర్లు బోధిస్తున్నారని అన్నారు. ప్రతి రోజూ పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు పిల్లల వయస్సుకు తగిన ఎత్తు, బరువుతో ఉండేలా చూస్తారని, ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తారని తెలిపారు. ఈ నెల 17 వరకు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కువ మంది చేరేలా చూడాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు. అంగన్వాడీ పునః ప్రారంభం సందర్బంగా పిల్లలకు కోడిగుడ్డు బిర్యానీ సిద్ధం చేయగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా పిల్లలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సీడీపీఓ సవిత పాల్గొన్నారు.

## అమ్మ మాట – అంగన్వాడీ బాట

మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 11



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ లోని 33 వ వార్డులో అంగన్వాడి కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు, అంగన్వాడి సెంటర్ల యొక్క ప్రాధాన్యత పలువురు ప్రజలకు, లబ్ధిదారులకు తెలియజేశారు, మూడు సంవత్సరాలు దాటిన పిల్లలు అందరూ అంగన్వాడీ లో చేర్పించాలని ఫ్రీ స్కూల్ మెటీరియల్ ప్రదర్శన చేశారు, ప్లకార్డులతో బస్తీ వీధులలో ర్యాలీ నిర్వహించారు, అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీ తో భోజనం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ ప్రసన్న, అంగన్వాడి టీచర్లు పద్మావతి ,రాజేశ్వరి. ఆయాలు భాగ్య, సునీత, మునెమ్మ , పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50% సబ్సిడీతో వచ్చిన జిలుగు విత్తనాలను రైతులకు పంపిణీ

మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 11

బెల్లంపల్లి నియోజకవర్గ తాండూరు మండలంలో బుధవారం రోజున ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50% సబ్సిడీతో వచ్చిన జీలుగ విత్తనాల రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు. కె. సుష్మ వ్యవసాయ అధికారి తాండూర్ మండలం.



## కోడెలను పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

- వ్యవసాయ అవసరాలకు మాత్రమే కోడెలను వినియోగించాలి
- తిప్పాపూర్ గోశాలలో 190 జతల కోడెల పంపిణీ

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ వేములవాడ, జూన్ 11

గోశాలలో పంపిణీ చేసే కోడెలను పక్కదారి పట్టిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 190 జతల కోడెలను 380 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు.వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్11(ప్రజాతీర్పు):

ఇటీవల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వివేక్ వెంకటస్వామిని బుధవారం నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడీ శ్రీహరి రావ్ హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలోని సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించారు. డిసిసి వెంబడి నిర్మల్ ఏఎంసీ చైర్మన్ సోమభీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డైరెక్టర్ నిమ్మ సాయన్న, కాల్వ ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసరి శ్రీహరి, మాజీ ఎంపీటీసీలు పడాల శ్రీను, లింగన్న తదితరులు పాల్గొన్నారు

# పెంచిన బస్ చార్జీలు, బస్సు పాస్ చార్జీలు తగ్గించకుంటే బస్సు భవన్ ముట్టడిస్తాం

- విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించాలి
- ఎం సి పి ఐ యు, ఏఐఎఫ్డిఎస్, డిమాండ్

మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి శ్రీ వెంకటేష్ జూన్ 11




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో పెంచిన బస్ చార్జీలను, బస్ పాసులను, తగ్గించాలని ఆర్డీవో కార్యాలయంలో స్టాటికల్ ఆఫీసర్ గురువయ్య, సీనియర్ అసిస్టెంట్ గార్ల కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏం సిపిఐయు పార్టీ, ఏఐ ఎఫ్ డి ఎస్ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసు లేటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకొని మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు చందంగా ఆర్థిక భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజల పై, విద్యార్థుల పై, చార్జీల భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు మనోవేదనకు గురి చేస్తున్నదని అరకొర జీతాలతో ఇతర ప్రాంతాలకు వెళ్తూ వస్తు కుటుంబం పోషించుకుంటున్న సామాన్య ప్రజలపై ఈ బస్ చార్జీల భారాన్ని మోపడం అనేది చాలా సిగ్గు చేటు బస్సులలో రద్దీని తగ్గించే విధంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పెంచే ఆలోచన ప్రభుత్వం చేయాలి కానీ బస్ చార్జీల పెంపు పేరుతో బస్సులలో రద్దీని తగ్గించడం అనేది ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనం అని అన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, పల్లె పట్టణ మారుమూల ప్రాంతాల నుండి వేలాది మంది విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తూ విద్యను అభ్యసిస్తున్నారని విద్యాలయాలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించి వారి ఉన్నత విద్యకు సహకరించాలని వెంటనే పెంచిన బస్ చార్జీలను, తగ్గించాలని లేని పక్షాన %వీజూ×ఖ% పార్టీ %నూ×ఖీణూ% పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, సబ్బని రాజశేఖర్ తోగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు



## బస్సు పాస్ ల చార్జీలను వెంటనే తగ్గించాలి:రవి గౌడ్

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ జూన్ 11**

రాష్ట్ర ప్రభుత్వం బస్ పాస్ చార్జీలను పెంచి పేద విద్యార్థులను చదువు లకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ విమర్శించారు. ఉన్న బస్ పాస్ చార్జీలపై 20% అదనంగా పెంచి దోచుకోవాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. తల్లులకు ఉచితమని పిల్లల నుంచి అధిక చార్జీలు వసూలు చేయడమేమిటని ప్రశ్నించారు. పెంచిన బస్ పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని, లేకుంటే కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. విద్యార్థులకు సామాన్య ప్రజలకు పెనుబారం అవుతుందని ఆవేద వ్యక్తం చేశారు. బస్సు పాసులను పెంచి పేద విద్యార్థులకు చదువులు దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి విద్యార్థుల దొరికారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే పెంచిన బస్సు పాసుల చార్జీలను తగ్గించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్ వడ్లూరి సాయికుమార్, అనిల్ గౌడ్, కాసాల శ్రీనివాస్, ఎండి అజ్జు ఎస్.కె అఫ్రోచ్, కృష్ణ, అర్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## జగదీశ్వర్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలిపిన రాజు రజక మిత్ర బృందం...

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ను కాంగ్రెస్ యువ నాయకులు రాజు రజక మరియు వారి మిత్రబృందం కలిసి జగదీశ్వర్ గౌడ్ కు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి వివరించడంతో వారికి పుష్ప గుచ్ఛాన్నీ అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . జగదీశ్వర్ గౌడ్ విశిష్ట సేవలను గురించి శేరిలింగంపల్లి ప్రజల కు సుపరిచితం అని ఇక ఆయన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకోవడానికి ఈ పదవి ఇచ్చారని ఈ పదవి కి వన్నె తెచ్చేలా పని చేస్తారని తమ ఆశాభావం ను ఈ సందర్భంగా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాజు రజక, సురేష్ రజక, సిద్దు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్11(ప్రజాతీర్పు): కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సిఎంఆర్ డెలివరీ పై అధికారులు, రైస్ మిల్లర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు అప్పగించిన బియ్యం తదితర వివరాలను అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దశలో ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి రోజూ డిప్యూటీ తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా డెలివరీ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. సిఎంఆర్ డెలివరీలో ఆలస్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. కేటాయించిన అంచనాలను వేగంగా డెలివరీ పూర్తి చేసిన మిల్లర్లకు మున్ముందు అధికంగా ధాన్యం కేటాయిస్తామని తెలిపారు. ఆలస్యం చేస్తున్న మిల్లర్ల ఆస్తులను బ్లాక్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, రైస్ మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.



## విలీన ప్రాంతాలను అభివృద్ధిలో ముందు ఉంచుతాం

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ**

**(ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట): జూన్: 11: బుధవారం:**

జమ్మికుంటమున్సిపాలిటీ పరిధిలోని( 100) రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తగా విలీనమైన ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి ప్రాంతాలతో పాటు అయ్యప్ప టెంపుల్ ఏరియా, జర్నలిస్టుల కాలనీ, మారుతీనగర్ ఏరియా ప్రాంతాలలో డ్రైనేజ్, పారిశుధ్య, పనులను సర్వే చేయించి, ఆ చోట్ల అవసరమయ్యే రోడ్లు, డ్రైనేజీలు ,ఎస్టిమేట్ వేయించి సీ.డీ.ఏం ఏ, దృష్టిలో పెట్టి నిధుల మంజూరు అయిన వెంటనే పనులు చేపించి పట్టణ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. మారుతీనగర్ సమీపంలోని రోడ్లపై చెట్లు, ముళ్ళ కంపల వల్ల డ్రైనేజ్(మురుగునీరు) వాటర్ పోకుండా అడ్డుపడుతున్నాయని, బుధవారం జే.సీ.బీ సహాయంతో వాటిని తీసివేసి నీరు సాఫీగా వెళ్ళే విధంగా చేసినట్లు ఆయన తెలిపారు. ఆస్తి పన్నులో, (5)శాతం రిబేట్ లో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట పట్టణ ప్రజలకు , వార్డులలో, మౌలిక సదుపాయాలు సమకూర్చే విధంగా చూస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ.లు నరేష్, వికాస్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్11(ప్రజాతీర్పు): జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానం, తరగతి గదులు, వంటగది, నిల్వ గది (స్టోర్‌రూమ్), కుళాయిలు తదితర సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, నిర్వహణ అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రేపటి(12.06.2025) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు



పాఠశాలల పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, కేజీబీవీ ల పర్యవేక్షకురాలు సలోమి కరుణ, అధికారులు లింబాద్రి, ప్రవీణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి: చిగురు వెంకన్న

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్ ముస్తాబాద్ జూన్ 11**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో పలు ప్రైవేట్ పాఠశాల అధిక ఫీజులు తీసుకొని విద్యార్థులు తల్లిదండ్రులను అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేసి పిడిస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న ఆరోపించారు. బుధవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్,పాకాల శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం ప్రారంభంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరాలని తల్లిదండ్రులు ఇష్టపడుతున్నందునవారి నమ్మకాన్ని అవకాశంగా మలుచుకుంటు భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం, జిల్లా విద్యాధికారి, స్థానిక మండల విద్యాధికారులు ప్రత్యేక దృష్టి సాధించి అధిక ఫీజులు నియంత్రణ కట్టడం చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాల పేరు సంపాదించుకోవడానికి పిల్లల్ని పలు రకాల పరీక్షలు టెస్టులు రాయిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో పాఠశాల ఫీజులు ఒక నియంత్రణకు వచ్చేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలనీ వారు కోరారు. అలాగే మండలం తో పాటు పలు గ్రామాలలో అనుమతి లేకుండా వెలిసిన పాఠశాలలపై అసలు చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాధికారి విఫలమయ్యారని అన్నారు. అలాగే పాఠశాలలో ఉండే బస్సుల ఫిట్నెస్, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కనీసం చదువు చెప్పే అర్హత కలిగి ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి మహీపాల్,కుంట శ్రీను,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి శిబిరంలో పరిశుభ్రత, ఆయుధాలపై అవగాహన

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 11**



రామడుగు మండలం వెదిర గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో జరుగుతున్న ఎన్‌సిసి శిక్షణ శిబిరంలో భాగంగా బుధవారం వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆయుధాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కమిషనరేట్ మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో వారు విద్యార్థులకు పరిశుభ్రత వల్ల కలిగే లాభాలు, చేతులు కడుక్కోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడంపై సూచనలు అందించారు. అనంతరం పోలీస్ కమిషనర్ గౌస్ అలాం ఆధ్వర్యంలో ఆయుధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయుధాల రకాలు వాటి వినియోగ విధానాలపై విద్యార్థులకు సమాచారం ఇచ్చారు. ఆయుధాలను బాధ్యతాయుతంగా వాడాలని సూచించారు..ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు పరిశుభ్రత, దేశభక్తిపై సందేశాత్మకంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ డాక్టర్ కల్వల భాగ్యశ్రీ, ఆర్ఐ ఎం.రజినీకాంత్, ఆర్ఎస్ఐలు జి. విశ్వజా, ఎస్. లక్ష్మీనారాయణ ఎన్‌సిసి అధికారులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీలు పసిపిల్లలకు అమ్మ ఒడి వంటిది సూపర్వైజర్ చంద్రకళ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ జూన్ 11:**

మూడేళ్లు నిండిన పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలా పనిచేస్తున్నాయని సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణమ్ లోని జగదీష్ కాలనీ 1, ఆదర్శ నగర్, ఎన్ టీ ఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించినటువంటి కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటి కి వెళ్లి మూడేళ్ల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందజేసి సదుపాయాలు సౌకర్యాలు ఆహారం ఆరోగ్యం ప్రాథమిక విద్య అంశాలను వివరించారు. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ శాంతి నగర్ శాంతి నగర్ కాలనీ లో కూడా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి, ప్రమీల, పద్మ, ఝాన్సీ మేరీ, విశాలి స్థానికులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోరినవన్నీ కొనిచ్చి.. రైలుకు ఎదురెళ్లి

భార్యతో గొడవపడిన భర్త తన నలుగురు పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో మంగళవారం చోటుచేసుకుంది. బీహార్‌కు చెందిన మనోజ్ మహతో (45), ప్రియ భార్యాభర్తలు. భార్యకు వివాహేతర సం బంధం ఉందన్న అనుమానంతో మహతో ఆమెతో తరచూ గొడవపడేవాడు. మంగళవారం మరోమారు గొడవ జరిగింది. అనంతరం పార్క్‌కు తీసుకెళ్తున్నట్టు చెప్పి మూడు నుంచి పదేండ్ల వయసున్న నలుగురు కుమారులతో కలిసి ఇంటి నుంచి బయలుదేరాడు. పార్క్‌కు బదులుగా వారిని రైల్వే ట్రాక్ వద్దకు తీసు కెళ్లాడు. అక్కడ వారికి కోరినవన్నీ కొనిచ్చాడు. అనం తరం పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

# రామడుగు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన సిపి గౌష్ ఆలం

**ప్రజా తీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 11**

కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్‌ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్సై రాజు కమిషనర్‌కు పూల మొక్కను అందించి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ గార్డు ఆఫ్ హానర్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహించిన పరేడ్, లాఠీ పరేడ్ ను పర్యవేక్షించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్, కేసుల్లో స్వాధీనమైన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో విధుల్లో ఉన్న సిబ్బందితో ముఖాముఖి చర్చలు జరిపారు. కేసుల నమోదు, సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్లు, టీఎస్ కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తు కోసం వినియోగించే టెక్ డాటం వంటి సాంకేతిక వ్యవస్థలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్‌కు కేటాయించిన ఫింగర్ ప్రింట్ డివైస్ వినియోగాన్ని బ్లూ కోల్ట్స్ సిబ్బంది చేత పరిశీలించారు. అలాగే ఎఫ్ఐఆర్ ఇండెక్స్, పెండింగ్ కేసులపై సమీక్ష చేసి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామడుగు మండలంలోని గ్రామాలను సెక్టార్లు, సబ్ సెక్టార్లుగా విభజించి గ్రామ పోలీసు



అధికారులను నియమించాలని సూచించారు. క్రొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు రికార్డు నిర్వహణ, కోర్టు డ్యూటీ, బీట్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, సమన్లు తదితర విధులపై పూర్తిస్థాయి అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి అని స్పష్టం చేశారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, వారి కదలికలను నిరంతరం గమనిస్తూ తాజా సమాచారం సేకరించాల్సిన అవసరం ఉందని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, రామడుగు ఎస్సై రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితాలకు కేంద్రబిందువులు "అంగన్వాడి" కేంద్రాలు

- తల్లులు.. చిన్నారులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- కమిషనర్ సమ్మయ్య విజ్ఞప్తి

**తిరునగరి ఆంజనేయస్వామి ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్**



ప్రభుత్వాలు ఏ క్షణాన అంగన్వాడి కేంద్రాలను ప్రవేశపెట్టడం జరిగిందో... నిజంగా ఆ రోజు వాటి గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోలేదని... ప్రస్తుత పరిస్థితులలో వాటి అవసరం తల్లులకు... చిన్నారులకు ఎంతగా ఉపయోగపడుతుందో పరిశీలిస్తే అర్థమవుతుందని... వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత... అవసరం తల్లులపై... చిన్నారులపై ఉందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు ఖర్చుకు వెనకాడకుండా అంగన్వాడి కేంద్రాలను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతున్నదని... ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయిలో... జిల్లాస్థాయిలో... నియోజకవర్గాల స్థాయిలో... మున్సిపాలిటీలలో ఈ అంగన్వాడి కేంద్రాలను అధికారులు తరచుగా పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ సక్రమంగా జరిగేలా చూస్తున్నారని కమిషనర్ గుర్తు చేశారు. ప్రభుత్వం ఏ ఉద్దేశంతో.. ఏ సంకల్పంతో ఈ కేంద్రాలను ప్రవేశపెట్టడం జరిగిందో.. దానిని గుర్తించి సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నించాలని ఈ సందర్భంగా తల్లులకు.... చిన్నారులకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నో వెనుకబడిన దేశాలలో దశాబ్దల తరబడిగా కరువు విలయతాండవం చేస్తున్నదని... తినడానికి తిండి కూడా లేక ఆయా దేశాల ప్రజలు దుర్భరమైన పరిస్థితులను అనుభవిస్తున్నారని... మరణాల సంఖ్య కూడా ఊహించడం కష్టంగా ఉన్న దేశాల సంఖ్య రోజురోజుకు అధికమవుతున్న విషయాలను మనం తెలుసుకుంటే మంచిదని... ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో జీవన విధానం ఎంతో మెరుగ్గా ఉందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. ఆరోగ్యవంతమైన సమాజం ఉన్నప్పుడే రాష్ట్రాలు... దేశాలు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలదొక్కు కావాలంటే... ఆరోగ్యకరమైన జీవన విధానం లభించాలంటే ప్రతి ఇంటిలో మహిళలు చైతన్యవంతులు కావలసిన అవసరం ఎంతైనా ఉందని కమిషనర్ సూచించారు. నేటి సమాజంలో స్త్రీల పాత్ర... తల్లుల పాత్ర చాలా కీలకమైనదని... అన్ని రంగాలలో నేటి స్త్రీ శరవేగంగా దూసుకుపోవడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని వివేకానంద నగర్ అంగన్వాడి సెంటర్లో అమ్మ మాట... అంగన్వాడి బాట కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై అనేక సలహాలు... సూచనలు చేయడం జరిగింది. ప్రీ స్కూలు హాజరను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. సిడిపిఓ సుగుణ తన చేతుల మీదుగా ప్రభుత్వం తలపెట్టిన ఎగ్ బిరియాని వంటకాన్ని ఈరోజు ప్రారంభించడం జరిగింది. అనంతరం చైల్డ్ లేబర్ రహిత పోస్టర్ ను ఆవిష్కరించి మహిళల విద్యార్థినుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ ఐసిపిఎస్ సోషల్ వర్కర్ రమేష్... అలాగే అంగన్వాడి టీచర్లు ఆయాలు తల్లిదండ్రులు చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరు కావడం జరిగింది.



## విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

- విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ 11)**

విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ ఆర్టీసీ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజినల్ మేనేజర్ బి. రాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్ మచ్చ రమేష్ లు మాట్లాడుతూ.రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద, మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కేషబోయిన రాము యాదవ్, నగర నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపిస్టును చంపి తగలబెట్టారు!

- లైంగికదాడి బాధిత మహిళల చర్య
- ఒడిశాలోని గజపతి జిల్లాలో ఘటన

తమపై సంవత్సరాల తరబడి అనేకసార్లు లైంగికదాడికి పాల్పడిన ఓ 60 ఏళ్ల కామాంధుడిని కొందరు మహిళలు నరికి చంపి అతని మృతదేహాన్ని తగలబెట్టారు. ఒడిశాలోని గజపతి జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పోలీసులు బుధవారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి 8 మంది మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. తమ కుటుంబ సభ్యుడు కనిపించడం లేదని ఓ కుటుంబం ఫిర్యాదు చేయడంతో పోలీసులు గాలింపు మొదలు పెట్టారు. అయితే ఆ వ్యక్తిని నరికి చంపారని, అతని మృతదేహాన్ని కాల్చివేశారని తమకు తెలిసిందని మోహనా పోలీసు స్టేషన్ ఆఫీసర్ ఇన్చార్జ్ బసంత్ సేఠీ తెలిపారు. మృతుడి అస్థికలు, చితాభస్మాన్ని గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలోని ఓ గుట్ట వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామ వార్డు సభ్యుడితోసహా 10 మందిని అరెస్టు చేసినట్లు ఆయన చెప్పారు. జూన్ 3వ తేదీ రాత్రి ఈ ఘటన జరిగిందని, అదే రోజు గ్రామంలో ఓ 52 ఏళ్ల వితంతువును ఆ వ్యక్తి రేప్ చేసినట్లు తెలిసిందని అధికారి చెప్పారు. గతంలో ఆ వ్యక్తి చేత అత్యాచారానికి గురైన బాధిత మహిళలతోసహా కొంతమంది మహిళలు సమావేశమై అతడిని హత్యచేయాలని నిర్ణయించుకున్నారు. అతని ఇంటికి వెళ్లిన మహిళలు ఆరు బయట నిద్రిస్తున్న అతడిని 52 ఏళ్ల బాధిత మహిళ ఇతర మహిళల సాయంతో నరికి చంపింది. ఇద్దరు పురుషులు కూడా మహిళలకు సాయపడ్డారని పోలీసు అధికారి చెప్పారు. నాలుగేళ్ల క్రితం భార్య మరణించగా అప్పటి నుంచి గ్రామంలోని మహిళలపై అతను అత్యాచారానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ అఘాయిత్యాలకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతోనే అతడిని నరికి చంపామని వారు చెప్పారని ఆయన వివరించారు. కాగా, బాధిత మహిళలు ఎన్నడూ పోలీసు సాయం కోరలేదని జిల్లా ఎస్పీ తెలిపారు.

## కాలనీ వాసులకు అండగా భారతీయ జనతా పార్టీ

- సమస్య ను కమీషనర్ దృష్టి కి తీసుకువెళ్లి పరిష్కరించిన బీజెపి నేత
- ధన్యవాదాలు తెలిపిన %జచీ% రెడ్డి కాలనీ వాసులు

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని మల్లాపూర్ ఆర్.సి ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న %జచీ% రెడ్డి నగర్ కాలనీ లో గత మూడు నెలలుగా చెత్తను మున్సిపల్ సిబ్బంది సేకరించడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుపోకవడం తో కాలనీ వాసులు ఈరోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజెపి బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి నీ కాలనీ వాసులు ఆశ్రయించ గా అక్కడున్న సమస్యను తెలుసుకొని బడంగ్ పేట్ కమిషనర్ దృష్టి కి తీసుకెళ్లగా స్పందించిన కమిషనర్ వెంటనే మున్సిపల్ సిబ్బంది ని అక్కడికి పంపించి చెత్తను తొలగించడం జరిగింది.ఇక్కడ నివసిస్తున్న ఒక వర్గం పారిశుద్ధ కార్మికుల పై దాడికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు రామకృష్ణా రెడ్డి. మూడు నెలలుగా మున్సిపల్ సిబ్బంది చెత్తను సేకరించకపోవడం దారుణం అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో వందరోజుల యాక్షన్ ప్లాన్ లో పారిశుద్ధ సమస్యలు కనపడటం లేదు అంటూ రామకృష్ణారెడ్డి అధికారులను ప్రశ్నించారు. బడంగ్ పేట్ శానిటేషన్ అధికారులు కాలనీ లో పారిశుద్ధ సమస్యల పై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతం గా వ్యవహరించాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను కమీషనర్ దృష్టి కి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు భారతీయ జనతా పార్టీ నాయకులకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తు లో కూడా ప్రజల సమస్యలకు అండగా బిజెపి ఉంటుందని రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకటేష్, మోతిలాల్ నాయక్, మంగపతి నాయక్, క్యారగారి అరవింద్, గడ్డం మధు తేజ, కిరణ్ రాజ్, చైతన్య, మరియు %జచీ =వ౦౦౦% కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఏరువాక పౌర్ణమి సందర్భంగా దుక్కి దున్నిన మంత్రి పొన్నం

**( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 11)**



ఏరువాక పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గం పందిళ్ళలో మాందాటి వెంకట్ రెడ్డి పొలంలో బుధవారం నాగలి దున్ని రైతులతో కలిసి పెసరు విత్తనాలు చల్లారు. కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీవో వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రైతు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఒక్క గుంట స్థలం కూడా బీడు లేకుండా వరి, మొక్కజొన్న , ఆయిల్ ఫామ్ తదితర పంటలు వేయాలని రైతులను కోరారు. రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర అందిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ఈసారి మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో రాష్ట్రం సమృద్ధిగా ఉండాలని, ధాన్యం ఎగుమతిలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉండాలని పొన్నం ఆకాంక్షించారు. అందుకు రైతుల శ్రమ, ప్రకృతి సహకారం అవసరం అన్నారు. విత్తనాలు వేసుకునే శక్తి లేని వారి తమ కార్యాలయాన్ని సంప్రదించాలని మంత్రి కోరారు.



## నంగునూరు దుర్గాభవాని ఆలయంలో పౌర్ణమి వేడుకలు

కనుల పండువగా పల్లకి, ఉయ్యాల సేవ సహస్ర దీపారాధన

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 11)**

ఏరువాక ( జ్యేష్ఠ ) పౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ నగునూర్లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో అమ్మవారికి ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో పల్లకి ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్, వేములవాడ ద్రోణాచారితోపాటు భక్తులు పాల్గొన్నారు.



## కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారికే పదవులు: కేఎల్ఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలి : శివసేనారెడ్డి
- తుక్కుగూడ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ మీటింగ్

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)**

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కొత్తవారి చేరికలున్నా... పాత వారికి, కష్టకాలంలో జెండా మోసిన వారికే తొలి ప్రాధాన్యం ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన బ్లాక్ కాంగ్రెస్ మీటింగ్ లో విస్తృతంగా చర్చించారు. మహేశ్వరం, కందుకూరు మండలాలు – తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలను కలుపుతూ జరిగిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల, మున్సిపల్ అధ్యక్షులపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ చేశారు అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, థారసింగ్, కేఎల్ఆర్. నిరంతరం ప్రజల మధ్య ఉండే వారికి గుర్తింపు, పదవులు ఇవ్వాలని తెలంగాణ కాంగ్రెస్ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సహా అధిష్టానం భావిస్తోందని కేఎల్ఆర్ అన్నారు. ఢిల్లీ, గాంధీభవన్ లో కూర్చొని పదవులు ఇవ్వకుండా.. అగ్రనేత రాహుల్ గాంధీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సీనియర్ నాయకులను అబ్జర్వర్స్ నియమించారని లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం పార్టీ పదవులు ఆశించే వారితో మండలాల వారీగా ప్రత్యేకంగా సమావేశమయ్యారు కాంగ్రెస్ నేతలు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియామకం అయిన ఏనుగు జంగారెడ్డిని సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సహా అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సివిల్స్ ప్రిలిమ్స్ ఫలితాల విడుదల 14,161 మంది క్వాలిఫై




యూపీఎస్సీ సీఎస్ఈ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థులు upsc.gov.in లేదా upsconline.gov.in వెబ్సైట్ను సందర్శించి ఫలితాలను తెలుసుకోవచ్చు. 14,161 మంది ఆగస్టు 22న జరిగే మెయిన్స్కు అర్హత సాధించారు. మెయిన్స్ పరీక్షలో వ్యాస రచన, జీఎస్ పేపర్లు ఉంటాయి. 979 ఉద్యోగాల కోసం మే 25న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలకు 10 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు.

# రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు..**

**(రంగారెడ్డి జిల్లా. ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విధ్యను అందించాలని టీయూడబ్ల్యూజే -ఐజేయూ జిల్లా యూనిట్ అభ్యర్థన. హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు. కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు:ఎండి సలీమ్ పాషా,సత్యనారాయణ. రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి గారికి,డి ఈ ఓ సుశీందర్ రావు గార్లకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు, ఏలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.



## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత 18 కేజీలు స్వాధీనం ,నిందితుడు అరెస్టు

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 11**

బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం మహారాష్ట్ర గోండు పిప్పిరి నుండి నకిలీ పత్తి విత్తనాలను తీసుకోవస్తుండగా బోయపల్లె గ్రామ సమీపంలో మాసాడి రవీందర్ అనే యువకుడి వద్ద నుండి 18 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ 54. వేల వరకు ఉంటుందని నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు .ఈ విత్తనాలను తన వ్యవసాయ భూమిలో వేసేందుకు తీసుకురావడం జరిగిందని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదని అలాగే వీటిని రైతులు కూడా కొనుగోలు చేసుకోవద్దని ఎక్కడైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ పర్యవేక్షణలో పంచనామా నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు.




## వైభవంగా బొంపల్లి శ్రీ రంగనాధస్వామి బ్రహ్మోత్సవాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణా రావు

**సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్**

పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో శ్రీ భూగోదా సమేత శ్రీ రంగనాధస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక నాయకులతో ఆలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని వేద మంత్రాల సాక్షిగా ఆశీర్వదించి ఘనంగా సన్మానించారు. ముందుగా బొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే విజయ రమణారావుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు, భక్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## ఔషధానికి ఏఐ దన్ను పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో అత్యాధునిక ఏఐ ఆధారిత జెనోమిక్ సొల్యూషన్స్

### ఎంజీఐ టెక్‌తో జీనీపవరెక్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం

లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది. అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పలూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ఫ్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు. హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా పద్ధతిలోనే టికెట్లు

- బీసీలకు 42శాతం, ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తాం: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి
- మహేశ్వరం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ - 2 సమావేశం.

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి గారు సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ సాయంత్రం బ్లాక్ కాంగ్రెస్ - 2 (ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లు - బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు) సమావేశం.. సరూర్నగర్ అశోక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ... కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు. మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ గారి సిద్ధాంతంతో... రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు. అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, థారసింగ్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం డివిజన్ల వారీగా విడివిడిగా భేటీ అయ్యారు. ఈకార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా బోయిని శంకర్ యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా పున్నా గణేష్ నేతలు ఏకగ్రీవం కావటం వారిని కేఎల్ఆర్ అభినందించా

# మున్సిపల్ డివిజన్లను శాస్త్రీయంగా పునర్విభజించాలి

- డివిజన్ల డీలిమిటేషన్ లో లోటుపాట్లను సరిదిద్దాలి
- ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన ఎంఐఎం నేత గులాం అహ్మద్

**వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్, జూన్ 11**



కరీంనగర్ మున్సిపల్ డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఈ ప్రక్రియలో చాలావరకు లోటుపాట్లు చోటు చేసుకున్నయని వాటిని తక్షణమే సరిదిద్దేలా చొరవ తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం ఆర్డీఓ మహేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో, ఆర్ డీ ఓ కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. డివిజన్ల పునర్విభజన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో, చాలావరకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు అధికారుల అవగాహన లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ డివిజన్లలో దళితులు, ముస్లింల ఓట్లను ఒక డివిజన్ తో మరొక డివిజన్ కు, సంబంధం లేకుండా ఇండ్లను కలిపేశారని మండిపడ్డారు. దళితులు ముస్లింలు, కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్ లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో కొందరు అధికారులు కుట్రలు పన్నుతున్నారని అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఎంఐఎం డివిజన్లలో దళితులు, ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం సమంజసం కాదన్నారు. ఎవరి కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలకు ఈ అంశాన్ని పరిశీలిస్తే బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. 26,28, 34, 36, 54, 45, 47, 43, 44 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని, ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న ఆలోచన విధానం అమలు చేయడంలో ఏఅధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. డివిజన్ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని డివిజన్ కు కలపడం వెనుక ఎవరికి లబ్ధి చేకూర్చే ఉద్దేశం తప్ప మరొకటి లేదన్నారు. డివిజన్ల పునర్విభజనపై హైకమాండ్ ఆదేశాలతో అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోధని పేర్కొన్నారు. ఇప్పటికే తమ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి పలు అభ్యంతరాలను మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులైన దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ లను కలుస్తామని, డివిజన్ల పునర్విభజన పై జరిగిన లోటుపాట్లను వివరిస్తామని, తమ డివిజన్లకు సంబంధించిన అభ్యంతరాలను, పూర్వపరాలను వెల్లడించి, వినతి పత్రాలను అందజేస్తామన్నారు.

# వడ్డీరేట్లు తగ్గించిన మూడు బ్యాంకులు

రిజర్వుబ్యాంక్ కీలక వడ్డీరేట్లను అరశాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మరో మూడు ప్రభుత్వరంగ బ్యాంకులు వడ్డీరేట్లను అరవాతం వరకు కోత పెట్టాయి. వీటిలో కెనరా బ్యాంక్‌తోపాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు ఉన్నాయి. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు(ఈబీఎల్ఆర్), రెపో లింక్డ్ లెండింగ్ రేటు(ఆర్ఎల్ఎల్ఆర్)ని 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు యూనియన్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకులు ప్రకటించాయి. కానీ, కెనరా బ్యాంక్ ఆర్ఎల్ఎల్ఆర్‌ని 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. బ్యాంకులు తీసుకున్న తాజా నిర్ణయంతో నూతన, పాత రిటైల్(గృహ, వాహన, వ్యక్తిగత) రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు తీసుకున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నాయి.



## యూపీఐపై బాదుడు.. రూ.3,000 దాటిన ఆన్‌లైన్ చెల్లింపులపై మళ్లీ ఎండీఆర్

పాత పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో చెలరేగిన అలజడికి అడ్డుకట్ట వేసేందుకు యూపీఐ పేమెంట్స్‌ను ప్రోత్సహించిన మోదీ సర్కారు.. ఇప్పుడు యూటర్న్ తీసుకుంటున్నదా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. రూ.3,000 దాటిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై మళ్లీ మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్)ను ప్రవేశపెట్టే యోచనను కేంద్రం పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ మేరకు పాలసీ మార్పునకు పావులు కదుపుతున్నారనీ చెప్తున్నారు. నానాటికీ పెరుగుతున్న యూపీఐ పేమెంట్స్.. బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు పని భారాన్ని పెంచేస్తున్నాయి. దీంతో బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు మౌలిక వసతులు, ఖర్చుల నిర్వహణలో ఊరట దక్కేలా రూ.3,000 దాటిన యూపీఐ లావాదేవీపై ఎండీఆర్ చార్జీలను వేయాలని చూస్తున్నారు. ఎండీఆర్ విధివిధానాలు, దాని అమలు కోసం ఇప్పటికే గత వారం ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాలు, ఆర్థిక సేవల విభాగాలు ఓ కీలక సమావేశాన్ని నిర్వహించాయని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. నిజానికి 2020 జనవరి నుంచి ఎండీఆర్ చార్జీలను రద్దు చేశారు. అయితే తిరిగి దాన్నిప్పుడు తీసుకురావాలన్న బ్యాంకర్లు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల ఒత్తిళ్లకు కేంద్ర ప్రభుత్వం తలొగ్గుతున్నదని వారంటున్నారు.

**అలాంటిదేమీ లేదు : కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ**

యూపీఐ లావాదేవీలపై బ్యాంకులు త్వరలో ఎండీఆర్ చార్జీలను వేయబోతున్నాయంటూ వస్తున్న వార్తలు నిరాధారమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం కొట్టిపారేసింది. ఈ వదంతులను నమ్మవద్దని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పష్టం చేసింది. కాగా, ఈ వార్తలపై అంతకుముందు కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. 'ఈ రకమైన వసూళ్లను (పన్నులను) మీరు ఏమని పిలుస్తారు?' అంటూ ప్రజలనుద్దేశించి ఫేస్‌బుక్‌లో పెట్టింది.

# భద్రాద్రి జిల్లాలో కానరాని ఫుడ్ ఇన్స్పెక్టర్

- ఇప్పటికీ కూడా ఎటువంటి అనుమతులు లేవంటున్న అధికారులు
- రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో కుళ్ళిపోయిన బిర్యాని..
- 5000 రూపాయలతో జరిమానా విధించి సరిపెట్టిన అధికారులు
- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న రెస్టారెంట్
- గూడెం లో అనుమతులు లేని రెస్టారెంట్లు.
- డ్రైనేజీ లను ఆక్రమించి అక్రమ రెస్టారెంటు కట్టడాలు
- అయినా పట్టించుకోని అధికారులు
- పలు దిన పత్రికల్లో అక్రమ కట్టటం అని ప్రచురించిన స్పందించని అధికారులు
- సంవత్సరం అయినా స్పందించని అధికారులు
- ఆదాయానికి గండి కొడుతున్న చోద్యం చూస్తున్న అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,సందీప్ జూన్ 11**




కొత్తగూడెం పట్టణం 27వ వార్డులో పోస్ట్ ఆఫీస్ సమీపంలోని సెయింట్ మేరీ స్కూల్ ఎదురుగా ఉన్న రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్లో ఫ్యామిలీతో సరదాగా విందు కోసం వచ్చిన వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కుళ్ళిన, నిలువ చేసిన మాంసంతో బిర్యాని తయారుచేసి వచ్చిన కస్టమర్ల కళ్ళు కప్పి తాజా బిర్యానీ అని మోసం చేస్తున్న వైనం. ఇదే తరహాలో కుళ్ళిన మాంసం తో పురుగులు పట్టిన బిర్యానీ చూసి కస్టమర్లు యజమాన్యం ను అడగగా నిర్లక్ష్యంపు సమాధానం ఇవ్వడం గమనార్హం.గతంలో కూడా పలు రెస్టారెంట్ లపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేసి జరిమానా అందించిన పరిస్థితులు, మరి కొన్ని రెస్టారెంట్లను సీజ్ చేసిన సందర్భాలు ఉన్నాయి. డ్రైనేజీ పై అక్రమ నిర్మాణం నిర్మించిన రైస్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఇంత వరకు ఏ అధికారి స్పందించిన దాఖలు లేవు.

మురికి కాలువపై రోజు అపరిశుద్ధ ప్రాంతంలో దూర్వసనతో అక్కడే వంటలు చేయటం కస్టమర్ల ఆరోగ్యం తో చెలగాటమాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీ పైనే అక్రమ నిర్మాణం తో వాహనాల పార్కింగ్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు. రాజకీయ నాయకులు అండదండలతో అర్ధరాత్రి వరకు రెస్టారెంట్ ఓపెన్ చేసి ఉండటం, పార్కింగ్ వాహనాలు రోడ్ల పైకి రావడంతో వాహనాలకు పలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. రోడ్డుపై హెవీ వెహికల్స్ కు రోడ్డు కనిపించే పరిస్థితి లేకుండా యల్.ఈ.డి భారీ సెట్టింగ్స్ తో వాహనదారులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు దీనిపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్, అందుకు సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి ఈ రెస్టారెంట్ పై చర్యలు తీసుకొని, ఇకమీదట ఇలా జరగకుండా తనిఖీలు ఎప్పటికప్పుడు చేయాలని, పట్టణ వాసులు కోరుతున్నారు. కుళ్ళిన మాంసం బిర్యానితో చేదు అనుభవం ఎదురైనా కుటుంబం మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. తూతూ మంత్రంగా 5000 రూపాయలు జరిమానా విధించారని వినికిడి ఇప్పటికైనా అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఇటువంటి అనుమతులు లేని రెస్టారెంట్లను తొలగించాలని నేషనల్ హైవే రోడ్డులను సైతం ఆక్రమించి ఫుట్పాత్ వ్యాపారాలు చేస్తూ ప్రజలకు వాహనదారులకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్న ఇటువంటి రెస్టారెంట్లను తొలగించాలని కోరుతున్న ప్రజలు.



## ఇంగ్లండ్ క్లీన్ స్వీప్
## విండీస్‌పై 3-0తో టీ20 సిరీస్ కైవసం

సౌతంప్టన్: కొద్దిరోజుల క్రితమే ఇంగ్లండ్ పరిమిత ఓవర్ల జట్టుకు సారథిగా ఎంపికైన హ్యారీ బ్రూక్.. తన కెప్టెన్సీ ప్రయాణాన్ని వరుస సిరీస్ విజయాలతో ఆరంభించాడు. స్వదేశంలో వెస్టిండీస్‌తో ముగిసిన వన్డే సిరీస్‌ను 3-0తో గెలుచుకున్న బ్రూక్ సేన.. బుధవారం రాత్రి ముగిసిన టీ20 సిరీస్‌నూ 3-0తో కైవసం చేసుకుంది. సౌతంప్టన్‌లో జరిగిన చివరి మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. 20 ఓవర్లలో 248/3 పరుగుల భారీ స్కోరు చేసింది. డకెట్ (84), జెమీ స్మిత్ (60) దంచికొట్టారు. ఛేదనలో విండీస్ 20 ఓవర్లకు 211/8 వద్దే ఆగిపోయింది. రోమన్ పావెల్ (79 నాటౌట్) పోరాడినా ఆ జట్టుకు విజయాన్ని అందించలేకపోయాడు. డకెట్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, బట్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు దక్కాయి.



## క్వార్టర్స్‌కు బోపన్న జోడీ

స్టట్‌గర్ట్ (జర్మనీ): భారత వెటరన్ డబుల్స్ టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, గిల్లె (బెల్జియం) ద్వయం.. బోస్ ఓపెన్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో ఈ ఇండో బెల్జియం ద్వయం.. 6-3, 5-7, 11-9తో జాకబ్, వాల్నర్ (జర్మన్) జోడీని ఓడించింది. మిగిలిన మ్యాచ్‌లలో భారత నెంబర్ వన్ డబుల్స్ టెన్నిస్ ప్లేయర్ యుకీ బాంబ్రీ, తన అమెరికన్ సహచరుడు రాబర్ట్ గాలొవె బోస్ ఓపెన్ ప్రిక్వార్టర్స్‌లోనే పోరాటాన్ని ముగించారు. మరో మ్యాచ్‌లో శ్రీరామ్ బాలాజీ (భారత్)-రెయిస్ వరెల (మెక్సికో) ద్వయం కూడా రెండో రౌండ్‌లోనే ఇంటిబాట పట్టింది.

# తొలి రోజు బౌలర్లదే



- ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 212 ఆలౌట్
- రబాడా, యాన్సెన్ పేస్‌కు కంగారూల విలవిల
- సఫారీలదీ అదే కథ తొలి ఇన్నింగ్స్‌లో 43/4

దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య బుధవారం లార్డ్స్ వేదికగా మొదలైన ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ పోరులో తొలి రోజే బౌలర్లదే పైచేయి. మొదటి రోజు పేసర్లకు అనుకూలించిన లార్డ్స్ పిచ్‌పై ఇరుజట్ల పేసర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియాను సఫారీ పేసర్లు కగిసో రబాడా (5/51), మార్కో యాన్సెన్ (3/49) బెంబేలెత్తించడంతో ఆ జట్టు 56.4 ఓవర్లలో 212 పరుగులకే ఆలౌట్ అయింది. వెబ్‌స్టర్ (92 బంతుల్లో 72, 11 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (112 బంతుల్లో 66, 10 ఫోర్లు) ఆదుకోకుంటే ఆసీస్ పరిస్థితి మరీ దయనీయంగా ఉండేది. ఆ జట్టులో ఈ ఇద్దరూ మినహా కనీసం 25 పరుగుల మార్కునూ ఎవరూ చేరుకోలేకపోయారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా సైతం తడబడింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 22 ఓవర్లు ఆడి 43/4 స్కోరు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 169 పరుగులు వెనుకబడి ఉంది. కెప్టెన్ టెంబ బవుమా (3బి), బెడింగ్హమ్ (8బి) క్రీజులో ఉన్నారు. తొలి రోజు ఆటలో 14 వికెట్లు నేలకూలగా అందులో ఇరుజట్ల పేసర్లకే 12 వికెట్లు దక్కడం గమనార్హం.

### రబాడా, యాన్సెన్ పేస్ ప్రతాపం

సఫారీ పేసర్లు ఆరంభం నుంచే ప్రత్యర్థి బ్యాటర్లను తమ పేస్‌తో బెంబేలెత్తించారు. తొలి మూడు ఓవర్ల దాకా ఆసీస్ పరుగుల ఖాతానే తెరవలేదు. రబాడా నిప్పులు చెరిగే బంతులకు ఖవాజా వద్ద సమాధానమే లేకుండా పోయింది. 20 బంతులెదుర్కొన్న అతడు.. రబాడానే వేసిన ఏడో ఓవర్ రెండో బంతికి స్లిప్స్‌లో బెడింగ్హమ్‌కు క్యాచ్ ఇవ్వడంతో కంగారూలు తొలి వికెట్ కోల్పోయారు. అదే ఓవర్లో రబాడా.. మూడో స్థానంలో వచ్చిన గ్రీన్ (4)నూ పెవిలియన్ చేర్చి ఆసీస్‌కు డబుల్ షాకులిచ్చాడు. రబాడా వేసిన బంతిని గ్రీన్ డిఫెండ్ చేయబోయినా అది కాస్తా బ్యాట్ ఎడ్జ్‌కు తాకి స్లిప్స్ దిశగా వెళ్లింది. తక్కువ ఎత్తులో వచ్చిన బంతిని సెకండ్ స్లిప్‌లో మార్క్‌మ్ సూపర్ క్యాచ్ అందుకున్నాడు. ఆ తర్వాత స్మిత్, లబూషేన్ (17) కలిసి 11 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేశారు. కానీ యాన్సెన్ 18వ ఓవర్లో అద్భుతమైన డెలివరీతో లబూషేన్‌ను బోల్తా కొట్టించాడు. అతడే లంచ్‌కు కొన్ని నిమిషాల ముందు ట్రావిస్ హెడ్‌నూ ఔట్ చేయడంతో ఆసీస్ నాలుగో వికెట్ కోల్పోయింది.

### మార్క్‌మ్ మాయ

సాఫీగా సాగుతున్న ఆసీస్ ఇన్నింగ్స్‌కు 42వ ఓవర్లో మార్క్‌మ్ షాకిచ్చాడు. బవుమా చేతినుంచి బంతినందుకున్న మార్క్‌మ్.. తను వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతికి స్మిత్‌ను ఔట్ చేశాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌కు ఇది కీలక మలుపు.

### ఆదుకున్న స్మిత్, వెబ్‌స్టర్

67/4తో లంచ్ తర్వాత ఆటను ప్రారంభించిన ఆసీస్.. రెండో సెషన్‌లో కాస్త పుంజుకుంది. అప్పటికే క్రీజులో కుదురుకున్న స్మిత్.. వెబ్‌స్టర్ అండగా ఆసీస్ ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించాడు. ఈ ఇద్దరూ సఫారీ పేస్ బలగాన్ని 20 ఓవర్ల పాటు నిలువరించారు. రబాడా 33వ ఓవర్లో బౌండరీతో స్మిత్.. అర్ధ శతకం పూర్తయింది. ఇంగ్లండ్ గడ్డపై స్మిత్‌కు ఇది 18వ హాఫ్ సెంచరీ. వెబ్‌స్టర్ కూడా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడంతో కంగారూల స్కోరు బోర్డు పరుగులు పెట్టింది.

**సంక్షిప్త స్కోర్లు:**

**ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 56.4 ఓవర్లలో 212 ఆలౌట్ (వెబ్‌స్టర్ 72, స్మిత్ 66, రబాడా 5/51, యాన్సెన్ 66)బీ**

**దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 22 ఓవర్లలో 43/4 (రికెల్టన్ 16, బెడింగ్హమ్ 8, స్టార్క్ 2/10,హాజిల్‌వుడ్ 1/10)**



స్మిత్ నిష్క్రమణ తర్వాత అలెక్స్ క్యారీ (23)తో కలిసి వెబ్‌స్టర్ కొంతసేపు పోరాడాడు. ఈ క్రమంలో అతడి ఫిఫ్టీ కూడా పూర్తయింది. టీ విరామం అనంతరం.. మహారాజ్ ఓవర్లో క్యారీ క్లీన్‌బౌల్డ్ అవగా రబాడా లోయరార్డర్ పనిపట్టాడు. అతడు వరుస ఓవర్లలో కమిన్స్ (1), వెబ్‌స్టర్, స్టార్క్ (1)ను పెవిలియన్‌కు పంపి ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

### సఫారీల తడబాటు

పేసర్లకు అనుకూలిస్తున్న పిచ్‌పై దక్షిణాఫ్రికా సైతం తడబాటుకు గురైంది. ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్.. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లోనే మార్క్‌మ్‌ను క్లీన్‌బౌల్డ్ చేసి వికెట్ల ఖాతా తెరిచాడు. అతడే వేసిన 9వ ఓవర్లో రికెల్టన్ (16).. ఖవాజాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 44 బంతులాడిన మల్డర్ (6)ను కమిన్స్ బౌల్డ్ చేశాడు. స్టబ్స్ (2)ను హాజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపాడు.



## ఆ జాబిల్లి ఈ సుకుమారి చెంత వెన్నలను అప్పుగా అడగాదా.. ఫ్యాబులస్ సప్తమి..



సప్తమి గౌడ కన్నడ సినిమాలో ప్రధానంగా పనిచేసే భారతీయ నటి. దునియా సూరి దర్శకత్వం వహించిన 2020 చిత్రం పాప్‌కార్న్ మంకీ టైగర్‌తో ఆమె తన నటనా రంగ ప్రవేశం చేసింది. 2022లో రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన కాంతారాలోని లీలా పాత్రకు ప్రసిద్ధి చెందింది. ఆమె ఫిలింఫేర్ అవార్డ్ సౌత్ మరియు రెండు అవార్డులను అందుకున్నారు. జూన్ 8, 1996న కర్ణాటక రాజధాని బెంగుళూరులో జన్మించింది వయ్యారి భామ సప్తమి గౌడ. ఆమె తండ్రి ఉమేష్ గౌడ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసి రిటైర్ అయ్యారు. తల్లి పేరు శాంత గౌడ. బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్?లో డిగ్రీ పట్టా పొందింది ఈ బ్యూటీ. చదువుకొనే రోజుల్లో స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించింది ఈ అందాల తార. కన్నడ భాషలో వరుసగా సినిమాలు చేస్తూ బిజీ హీరోయిన్?గా ఉంది. కాంతార సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల భామ సప్తమీ గౌడ. కన్నడ భాషలో సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ కాంతారా సినిమాతో ఫెమస్ అయ్యింది. ఈ సినిమాలో డీ గ్లామర్ రోల్ లో నటించి మెప్పించింది. అలాగే ఈ సినిమాలో తన అందంతోనూ కవ్వించింది. కాంతార సినిమా తర్వాత దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తెరకెక్కించిన బాలీవుడ్ చిత్రం ది వ్యాక్సిన్ వార్ లో కూడా నటించింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ పెరిగాయి. నితిన్ తమ్ముడు సినిమాతో తొలిసారి తెలుగులో కథానాయికగా నటించింది. ఇది జులై 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా అందమే మాకు ఆయుధం.. గ్లామర్ షోలో అస్సలు తగ్గేదే లే

మామూలుగా ఆఫర్స్ లేనపుడు గ్లామర్ వైపు అడుగులు వేస్తుంటారు మన హీరోయిన్లు. అది లాజిక్.. కానీ ఇక్కడ మాత్రం ఆఫర్స్ వస్తున్నా.. గ్లామర్ షోలో తగ్గేదే లే అంటున్నారు. అవసరం ఉన్నా లేకపోయినా గ్లామర్ షో మాత్రం ఆపేదే లే అంటున్నారు. ఇటు సినిమాలు.. అటు గ్లామర్‌తో రప్ఫాడిస్తున్న ఆ బ్యూటీస్ ఎవరో మనం కూడా చూసేద్దామా..? గ్లామర్ గ్లామర్.. ఎటు చూసినా అదే.. చూడ్డానికి రెండు కళ్లు సరిపోవట్లేదే నమ్మండి..! ఏ హీరోయిన్‌ను తీసుకున్నా డోస్ పెంచుతూనే ఉన్నారు. కావాలంటే కీర్తి సురేష్‌నే తీసుకోండి.. బేబీ జాన్‌లో గ్లామర్ ట్రీట్ ఇచ్చిన ఈ భామ. ఆ తర్వాత ప్రతీ 10 రోజులకోసారి క్రమం తప్పకుండా ఫోటోషూట్ చేస్తున్నారు. కొణిదెల వారమ్మాయి నిహారిక సైతం ఆ మధ్య మద్రాస్‌కారన్‌లో మాంచి గ్లామర్ సాంగ్ ఒకటి చేసారు. తెలుగులో ఆఫర్స్ లేకపోయినా.. తమిళంలో ఉనికి చాటుకుంటున్నారు నిహారిక. ఈమె గొడవ కాసేపు వదిలేసి మన తంగం వైపు చూద్దాం పదండి..! అదేనండీ జాన్వీ కపూర్ గురించే మనం చెప్పేది. దేవరలో ఉప్పొంగే గ్లామర్ షో చేసిన ఈ బ్యూటీ.. బయట కూడా తగ్గేదే లే అంటున్నారు. పెద్దిలోనూ పర్ఫార్మెన్స్‌తో పాటు అందాల ఆరబోతలో నో కాంప్రమైజ్ అంటున్నారు జాన్వీ. కొన్నాళ్లుగా ఫామ్‌లో లేని పూజా హెగ్డే.. 2025నే నమ్ముకున్నారు. ఇందులో ఆల్రెడీ సూర్య రెట్రో పోయింది.. ఆశలన్నీ కూలీ, జన నాయగన్‌పైనే ఉన్నాయి. సినిమాలు చేసినా చేయకపోయినా సోషల్ మీడియాలో గ్లామర్ షోకు ఏ ఢోకా లేకుండా చూసుకుంటున్నారు ఈ జిగేల్ రాణి. సమంత, తమన్నా, కియారా అద్వానీ లాంటి సీనియర్స్.. భాగ్య శ్రీ బోర్సే, శ్రీలీల లాంటి జూనియర్లు సైతం సోషల్ మీడియాను హీట్ ఎక్కిస్తూనే ఉన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020